

చేవెళ్ల రూరల్: ఖానాపూర్ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్ : కారు గుర్తుకు ఓటు వేయాలని
ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కాలె జయమ్మ, జడ్పీటీసీ సతీమణి పట్నం సాన్విరెడ్డి

# కాంగ్రెస్ పాలనలో ఆగమాగం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య
- జోరుగా గులాబీ దళం ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

చేవెళ్ల రూరల్, నవంబర్ 21 : అరవై ఏండ్లు పాలించి రాష్ట్రాన్ని ఆగమాగం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీలేదని బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి, ధర్మసాగర్, ఖానాపూర్, దేవరంపల్లి, రేఘుడిగణాపూర్, నాంచేరు, ఇంద్రారెడ్డినగర్, కిష్టాపూర్, ఇబ్రహీంపల్లి గ్రామాల్లోఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని, సీఎం కేసీఆర్ పాలనలో పదేండ్లలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. చేవెళ్లలో నిలబడ్డ అభ్యర్థుల చరిత్రను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. వారిపై ఉన్న కేసులు ఏమైనా అవార్డులా, లేక రివార్డులా అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ, సర్పంచ్‌లు శ్రీలత, నరహరిరెడ్డి, నర్సింహులు, సక్కుబాయి, మంజుల, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీటీసీ వాసవి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, రాములు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**

షాబాద్ : సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి, నవాబుపేట జడ్పీటీసీ కాలె జయమ్మ, షాబాద్ జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి సతీమణి పట్నం సాన్విరెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో స్థానిక మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కాలె యాదయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అదేవిధంగా మండలంలోని రుద్రారం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్లగూడెం యాదిరెడ్డి, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మీరాజేందర్‌గౌడ్, సర్పంచ్‌లు పోనమోని కేతన, బోరాంచ రమ్య, మంగమ్మ, ఎంపీటీసీ జముకమ్మ పాల్గొన్నారు.

**యాదయ్యకు మద్దతుగా ప్రచారం**

శంకర్‌పల్లి : మున్సిపాలిటీ, గ్రామాలను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సింగాపురం, జనవాడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు పూర్తి చేశామని అన్నారు. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి యాదయ్యను గెలిపించాలన్నారు. కాంగ్రెస్, జేజేపీల మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలని సూచించారు. మరోసారి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నవాబ్‌పేట ఎంపీపీ కాలె భవానీ, జడ్పీటీసీ గోవిందమ్మ, కౌన్సిలర్లు లక్ష్మమ్మ, శ్వేత, ఏఎంసీ చైర్మన్ పాపారావు, బీఆర్ఎస్ నాయకుడు గౌడిచర్ల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయం ఖాయం**

చేవెళ్ల రూరల్ : అభివృద్ధే పరమావధిగా, పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి, ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కెప్టెన్ అంజన్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ అంతారం గ్రామ అధ్యక్షుడు బాకపురం రామస్వామి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాము, బీఆర్ఎస్ నాయకులు వీరాంజనేయులు, నవీన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



షాబాద్ మండలం రుద్రారంలో
ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, సంజీవరెడ్డి



శంకర్‌పల్లి : జనవాడ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి



సింగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్

**Format-C1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about criminal cases**
(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **KALE YADAIAH**
**No: 3-53/1,Chinchalpet Village, Nawabpet Mandal Vikarabad District.**
Name of political party: **BHARAT RASHTRA SAMITHI**
Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency: **53-CHEVELLA (SC)**
I **KALE YADAIAH** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases:**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of Offence(s) |
|---|---|---|---|---|
| 1 | CC.No:2297/ 22 IV Addl.JMFC Chittoor | Crime No.46/2010- PS Two Town thirumala, Chittoor District | -Pending- | Under Section 408,419,420,120(B) of Indian Penal Code. R/w 34 IPC Allegation of Misappropriation Aarjitha Seva Tickets in Thirumala Tirupati Devasthanams, Thirupati, Chittoor District |

**(b) Details about cases of conviction for criminal offences:**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of Office(s) & punishment imposed | Maximum punishment Imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the electionconcerned in place of name of constituency.

**Sd/- Signature of Candidate**
**KALE YADAIAH**